సర్వర్ ప్రాబ్లమ్.. రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు

మర్పల్లి, సెప్టెంబర్ 23 : తహసీల్దార్ ఆఫీస్‌లో మూడు రోజులుగా సర్వర్ ప్రాబ్లమ్ ఉండడంతో రిజిస్ట్రేషన్ దారులు, అధికారులు ఇబ్బందులు పడ్డారు. భూముల అమ్మకాలు, కొనుగోలు చేసిన రైతులు స్లాట్‌బుక్ చేసుకుని శుక్ర, శనివారాలు కార్యాలయానికి వచ్చారు. దాంతో వారు ఇతర మండలాలకు ఫోన్ చేసి పరిస్థితి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలు లేకపోవడంతో ఆపరేటర్‌ను అడిగారు. చేసేదేమీ లేక సాయంత్రం వరకు వేచి చూసి వెళ్లి పోయామని తెలిపారు. దాంతో సోమవారం సందడిగా కనిపించింది. కొందరు మర్పల్లి మండలంలో రిజిస్ట్రేషన్ అంటేనే జంకుతున్నారని పలువురు పేర్కొన్నారు.

ఎంపీడీవో ఆఫీస్ ఎదుట పడిగాపులు

సంక్షేమ పథకాలు అందుకునేందుకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తున్నదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకాలను ఎరగా పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో ఎన్నింటా వివరాలు అందించినప్పటికీ పథకాలను పొందలేక పోతున్నామని వాపోయారు.

- కొడంగల్

28న లోక్ అదాలత్

పూడూరు, సెప్టెంబర్ 23 : కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారికి లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్నత న్యాయస్థానం కల్పిస్తున్నదని చన్గోముల్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తునట్లు తెలిపారు. ఇరు వర్గాల వారు ముందుగా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే న్యాయమూర్తులకు పూర్తి వివరాలు ఇస్తామని తెలిపారు. అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అరెస్ట్ అక్రమం

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఇంటి వద్ద పోలీసులు



అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, సెప్టెంబర్ 23 : ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని.. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గట్టెందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు గయాజ్ అన్నారు. త్రిసభ్య కమిటీలో సభ్యుడైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను అక్రమంగా అరెస్ట్ చేయటం సరైంది కాదని వారు పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఇంటి వద్దకు చేరుకున్నారు. వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున రాష్ట్ర శాఖ పేదల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ టి.రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిపి ఏర్పాటు చేసిన త్రీ మెన్ కమిటీలో భాగంగా గాంధీ దవాఖాన సందర్శించేందుకు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో దిగజారుతున్న వైద్య ఆరోగ్య పరిస్థితులు గాంధీ దవాఖానలో మరణాల విషయంలో అధ్యయనం చేయడానికి పరిస్థితులను అక్కడి ప్రజల దగ్గరకు వెళ్లి తెలుసుకుందాం అని వెళ్లే క్రమంలో వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ దవాఖానకు వెళ్తే ప్రభుత్వానికి వణుకెందుకన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించకుంటే బీఆర్ఎస్ తరుపున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం అంటూ.. ప్రశ్నించేందుకు వెళ్తే అరెస్టులు ఎందుకని నిలదీశారు. కాంగ్రెస్ ప్రజలకు చేసే ప్రతి అన్యాయాన్నీ వెలికి తీసి ప్రభుత్వ తీరును ఎండగడుతామన్నారు. వారితో పాటు కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కిశోర్, షఫీ, గిరీష్‌కొఠారీ, అనీల్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి చేయాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మదన్‌పల్లి గ్రామస్తులు

వికారాబాద్, సెప్టెంబర్ 23 : సంగమేశ్వర ఆలయాభివృద్ధికి కృషి చేయాలని గ్రామ పెద్దలు సదానంద రెడ్డి, కొండి రాములు తెలిపారు. సోమవారం మదనపల్లి సంగమేశ్వర ఆలయ ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మదనపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 218కి చెందిన 430 ఎకరాల భూమి ఉందని, 50 ఎకరాల వరకు సంగమేశ్వర ఆలయానికి కేటాయించినట్లు మ్యాపులో ఉందన్నారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం పలువురు రైతులకు 110 ఎకరాలు కేటాయించింది. కానీ స్థలాలు గుర్తించలేక పోయిందన్నారు. 800 ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయ అభివృద్ధికి గ్రామస్తులం చందాలు వేసుకొని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆలయం పక్కన ఖాళీ స్థలంలో కొందరు ప్రభుత్వ భూమి మాదని దున్నుతున్నారన్నారు.స్వార్థప్రయోజనాల కోసం ఆలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ఆలయానికి అవసరమైన భూమిని కేటాయించాలని వారు కోరారు.

అభివృద్ధి చేస్తే అనంతగిరి మాదిరిగా పర్యాటక కేంద్రంగా మారి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలుస్తామని, తహసీల్దార్ సర్వే చేసి ఆలయానికి రావాల్సిన భూమిని కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, నర్సింలు, అశోక్ పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం

స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్, పాఠశాల సిబ్బంది

కొడంగల్, సెప్టెంబర్ 23 : స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆ దిశగా పాటుపడదామని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తెలిపారు. సోమవారం నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా –2024లో భాగంగా విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది మన పని కాదని అనుకుంటే ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారి అనారోగ్యం పాలవుతామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిని ఏవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలని అనుకుంటామో.. అదే తరహాలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను తడి, పొడిగా వేరు చేసి వర్మి కంపోస్టును తయారు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఆంజనేయులు, భరత్‌కుమార్, నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరేశ్‌రాజ్ పాల్గన్నారు.

తిరుపతి లడ్డూ పవిత్రతను కాపాడండి

కులకచర్ల, సెప్టెంబర్ 23 : తిరుపతి లడ్డూ పవిత్రతను కాపాడాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు చౌడాపూర్ తహసీల్దార్ ప్రభులుకు వినతి పత్రం సమర్పించారు. తిరుమలలో తయారు చేస్తున్న లడ్డూ తయారీలో కల్తీ నెయ్యివాడటం వలన దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలను దెబ్బతిన్నాయని ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పరిగి నియోజక వర్గం ఇన్‌చార్జి రమేశ్‌యాదవ్, మండల అధ్యక్షుడు ప్యాట మల్లేశ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు యాదయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ ప్రభులుకు వినతిపత్రం సమర్పిస్తున్న టీపీయూఎస్ నాయకులు

లడ్డూ కల్తీపై విచారణ జరిపించాలి

పరిగి, సెప్టెంబర్ 23 : తిరుమల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనే అంశంపై ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పరిగి పట్టణ హిందూ ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు సిద్ధాంతి పార్థసారథి, అధ్యక్షుడు సోమ రమేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజకీయ ఆరోపణలు, ప్రతి ఆరోపణలకు తావు లేకుండా ద్రోహులను శిక్షించాలన్నారు. హిందూ సమాజానికి సంబంధించిన ఆలయాలు హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో పనిచేసేలా ఉండాలని, ఎండోమెంట్ చేతిలో బందీగా ఉన్న ఆలయాలను ప్రభుత్వ ఆధీనం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లడ్డూ తయారీలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి వాడాలన్నారు.

మ్యాకలోని చెరువును కాపాడండి

చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లిలో ఉన్న మ్యాకలోని చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయానికి ధర్నాకు భారీసంఖ్యలో గ్రామస్తులు తరలివెళ్లారు. తమ గ్రామ సమీపంలో ఉన్న చెరువును కొందరు ఆక్రమించి తూమును పగులగొట్టారని, కట్టను పూర్తిగా తీసివేసేందుకు చూస్తున్నారని, కాపాడాలని గ్రామస్తులు పేర్కొన్నారు. కలెక్టర్ కూడా చెరువును సందర్శించారన్నారు.

- కులకచర్ల

శాశ్వత కార్యదర్శిని నియమించాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 23 : గట్టెగానితండాకు శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ నాయక్ అధికారులను కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తండాకు ప్రస్తుతం శ్రీనివాస్ ఇన్‌చార్జి కార్యదర్శిగా కొనసాగుతున్నారని, రెండు గ్రామాలకు ఒక్కరే కార్యదర్శి ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పి. మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు , అభిమానులు నిర్వహించారు. రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా దవాఖానలో పండ్లు పంపిణీ చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, నాయకులు, అభిమానులు గజమాలతో సన్మానించారు. మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- తాండూరు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మండల నాయకులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు భీమప్ప, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్సీ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

- యాలాల

మనస్తాపంతో వ్యక్తి మృతి

ధారూరు, సెప్టెంబరు 23 : మనస్తాపంతో వ్యక్తి మృతిచెందిన ఘటన ధారూరు పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. సోమవారం ధారూరు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మోమిన్‌ఖుర్దుకు చెందిన హరిజన్ రాజు (36)కు 14 ఏండ్ల క్రితం హరిదాస్‌పల్లికి చెందిన లక్ష్మితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు. 7 నెలల నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో లక్ష్మి తన తల్లిగారి ఇంటికి వెళ్లింది. 21న రాత్రి 7 గంటల సమయంలో రాజు భార్య దగ్గరకు వెళ్తున్నానని తల్లి వెంకటమ్మకు ఫోన్‌లో తెలిపాడు. 22న ఉదయం ఫోన్ చేసి భార్య రానంటుందని తల్లికి ఫోన్ చేశాడు. భార్య, అత్త భాగ్యమ్మ, బావమరిది మల్లేశం తిట్టి, కొట్టి ఇంటి బయటకు తోసేశారని తెలిపారు. దాంతో రాజు మనస్తాపంతో ధారూరు సమీపంలో గడ్డిమందు తాగి పడిపోయాడు. గుర్తించిన స్థానికులు వికారాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. అతడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హామీలు అమలు చేయలేక..హైడ్రామా

అన్నారంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేపడుతున్న ఎంపీ డీకే అరుణ

కొడంగల్, సెప్టెంబర్ 23 : హామీల అమలుపై ప్రజలు ప్రశ్నించే పరిస్థితులు తలెత్తడంతో తప్పించుకునేందుకే సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా పేరుతో పాలిటిక్స్‌ను డైవర్షన్ చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. సోమవారం అన్నారంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. హైడ్రా తెచ్చింది పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టేందుకేనా అని ప్రశ్నించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకంగా ఇండ్లను కూలుస్తూ.. ప్రజలను రోడ్డు పాలు చేస్తున్నట్లు ఆరోపించారు. త్వరలో జరుగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు డబ్బులు పంపేందుకు తెరపైకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో దేవాదాయ భూములను లాక్కొంటున్నారని, నిజంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంటే ఈ ప్రాంతానికి ఏం కావాలో వాటిని ఏర్పాటు చేయాలని సవాల్ విసిరారు. ఫార్మా సిటీ కోసం బలవంతంగా భూములు లాక్కోవడాన్ని సహించేది లేదని, బలవంతపు భూ సేకరణను ఖండిస్తున్నట్లు తెలిపారు. బంగారం పండే భూములను అభివృద్ధి సాగుతో లాక్కొవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఫార్మా కంపెనీతో కొడంగల్ ప్రజలకు పొట్యూషన్‌ను అంటగట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి లక్ష ఎకరాల చొప్పున నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విసుగు పుట్టిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పున్నంచంద్ లాహోటీ, బస్వరాజ్, మురళీధర్‌రెడ్డి, కరాటే శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ.. ప్రభుత్వ పథకాలు

సబ్సిడీ గ్యాస్ పత్రాలను అందజేస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు భీం రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు

కులకచర్ల, సెప్టెంబర్ 23 : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీఎస్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్ అన్నారు. సోమవారం గోరిగడ్డతండా, అనంతసాగర్ గ్రామాల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన వారికి 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాంచరణ్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు మహేశ్ కుమార్, నాయకులు జలీల్, రాంచంద్రయ్య, ఆనందం, కృష్ణయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు జంగయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు చౌడాపూర్‌లో క్విజ్ పరీక్ష

కులకచర్ల : చౌడాపూర్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటలకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చౌడాపూర్ యువజన సంఘాల నాయకులు బి.వెంకటేశ్, అశోక్, శ్రీను, యాదయ్య, శివకుమార్, రాములు, నసీర్, బాలు, మణికంఠ, కృష్ణయ్య, హన్మంతు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, టాలెంట్ పరీక్ష యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు.

పేదలకు అండగా ఉంటా..

పెద్దేముల్, సెప్టెంబర్ 23 : ఆపదలో ఉన్న నిరుపేదలకు అండగా ఉంటానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న బండపల్లికి చెందిన ఎన్.వెంకటేశ్‌కు రూ.2 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. సోమవారం మండల నాయకులతో కలిసి వెంకటేశ్ కుటుంబసభ్యులకు ఆయన నివాసంలో ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో కోట్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు పి.నారాయణ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, డీవై నర్సింహులు ఉన్నారు.

నేటి నుంచి కుక్కలకు కు.ని. ఆపరేషన్

పరిగి, సెప్టెంబర్ 23 : జనాభా నియంత్రణ, ప్రమాదాలు తగ్గించేందుకు వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేయించే ప్రక్రియ ప్రారంభం కానున్నది. పరిగిలో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కేంద్రంలో మంగళవారం నుంచి కుక్కలకు కు.ని. ఆపరేషనన్లు చేయనున్నారు. ఈ మేరకు సోమవారం డాగ్ స్కాచర్స్ పట్టణంలో 10 వీధి కుక్కలను పట్టుకొని తీసుకువచ్చి జంతు జనన నియంత్రణ కేంద్రం వద్ద బోనులో ఉంచారు. మంగళవారం నుంచి రోజుకు కనీసం 5 మగకుక్కలకు కు.ని. ఆపరేషన్ చేయనున్నారు. ప్రతిరోజూ ఇద్దరు పశువైద్యులు వైద్యం అందించనున్నారు. అనంతరం వాటిని ఆయా కాలనీల్లోనే వదిలిపెడుతామని, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయనున్నామని తెలిపారు. ముందుగా మగ కుక్కలు, అనంతరం ఆడ కుక్కలకు ఆపరేషన్లు చేసే ప్రక్రియ కొనసాగనున్నది.

ఇంటింటి సర్వే 90 శాతం పూర్తి

కొడంగల్ : స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ఓటరు జాబితాలోని మార్పులు, చేర్పులపై బూత్‌లెవల్ అధికారులు నిర్వహించిన సర్వే 90 శాతం పూర్తి అయిందని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం బీఎల్వోలతో సమావేశం ఏ ర్పాటు చేశారు. సర్వేపై బీఎల్వోల ద్వారా వివరాలు సేకరించి, మార్పులు, చేర్పులు ప్ర జా స్పందనను అడిగి తెలుసుకున్నారు. త ప్పులు లేని జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

పాత అంగన్‌వాడీ భవనాన్ని కూల్చివేస్తాం

పెద్దేముల్, సెప్టెంబర్ 23 : పాత అంగన్‌వాడీ భవనాన్ని పెద్దేముల్ మండల పంచాయతీ అధికారి రతన్ సింగ్, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ పరిశీలించారు. ఎస్సీ కాలనీలోని పాత అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరిందని పలువురు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఎంపీడీవో జర్నప్ప ఆదేశాల మేరకు భవనాన్ని మండల అధికారులు పరిశీలించారు. ప్రమాదకరంగా మారిన భవనాన్ని కూల్చివేయడానికి ఇంజినీరింగ్ విభాగానికి ఓ లెటర్ పెట్టి చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి నర్సింహా రెడ్డిని ఎంపీవో రతన్ సింగ్, స్పెషల్ ఆఫీసర్ అఖిల్ ఆదేశించారు. కార్యక్రమంలో కారోబార్ నర్సిరెడ్డి,గ్రామస్తులు పపాన్నారు.

వికారాబాద్, సెప్టెంబర్ 23 : ఆలంపల్లికి చెందిన ఖాజా పాషా ఎస్సై శిక్షణ ముగించుకొని సోమవారం ఇంటికి వచ్చిన సందర్భంగా ముస్లిం సోదరులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ కో – ఆప్షన్ సభ్యులు అప్జల్ షకీల్, తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల ఆర్గనైజ్ సెక్రటరీ చాంద్‌పాషా, మైనార్టీ యూత్ సభ్యులు జహంగీర్, షఫీ, సిద్ధిక్, సద్దాం, రజాక్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ప్రజా సంఘం కమిటీ ఏకగ్రీవం

కొడంగల్ : దౌల్తాబాద్ మండలం, కుప్పగిరిలో అంబేద్కర్ ప్రజా సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు, అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం తెలిపారు. వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కట్టుబడి ఉండాలని, ఆయన చూపిన మార్గం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సంఘ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్యక్షుడిగా నర్సింహా రెడ్డి

బషీరాబాద్, సెప్టెంబర్ 23 : పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడిగా నర్సింహా రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ కల్యాణ మండపంలో పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం (ఎన్నికలు) నిర్వహించారు. సమావేశంలో సభ్యులు పాల్గొని ఓటు వేసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్ష పదవికి నర్సింహా రెడ్డి, నాగరాజులు, ప్రధాన కార్యదర్శి పదవికి రవీందర్, ముస్తాఫాలు పోటీ పడగా అధ్యక్షుడిగా నర్సింహా రెడ్డి, (రెండోసారి) ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గెలుపొందారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT:CHEVELLA
O.S.NO. 298 OF 2021
Between:
Kanakamamidi Arunamma and Others ....Plaintiffs
And
Valluri Venkatesh and Others ...Defendants
To,
D7.Smt. Jagarlamudi Uma Lakshmi, W/o. K malakara Rao, Aged about: 43 years,Occ: House Wife, R/o. H.No. 10-3-311/15/1A,Plot No. 35, Usha Nilayam, Castle Hills, Road No.2,Masab Tank, Hyderabad-028.
D8. M.Srikanth, S/o. Sathyanarayana, Aged about:31 years,Occ: Ariculture, R/o. H.No. 1-46, Yervaguda Village, Shankarpally Mandal, Ranga Reddy District-501203.
Take the Notice in the above suit vide O.S.No. 298 of 2021 for partition against You(Defendant No.7 and 8) and Others before the Hon'ble Junior Civil Judge at Chevella, Ranga Reddy District., and the same is posted for your appearance on 01-10-2024. You above said Defendant NO. 7 and 8 are here by directed to appear before the said Hon'ble Court at 10:30 AM on 01-10-2024 either in-person or through your counsel duly instructed by you, without fail. Hence this Notice.
By Order of the Court
GANGI KRISHNA, Advocate
Chevella

PUBLIC NOTICE
Notice hereby given to the general public that my client **MOHAMMED ABDUL IMAD, S/o: MOHAMMED ABDUL BASITH,** R/o: H. No. 8-1-40/A/60, Samatha Colony, Tolichowki, Hyderabad Agreed to purchase of Agriculture land in Sy. No. 264/ఇ2/1, Admeasuring Ac: 00:18, Sy. No. 264/ఇ/1, Admeasuring Ac: 00:32, Sy. No. 264/ఇ/2, Admeasuring Ac: 00:32, Sy. No. 264/ఇ/3, Admeasuring Ac: 00:32, and Sy. No. 275/ఇ1/2, Admeasuring Ac: 00:08, Total Admeasuring Ac: 03:02 Guntas, Situated at Pedda Ummenthal Village & G.P. Pudur Mandal, Vikarabad Dist from its law full owner and peace full possessor **SYED MOUZAM, S/o: SYED MAHMOOD** that the same was acquired by virtue registered Sale Deed D. No. 406 of 2018, registered at SRO Pargi, from Mohammed Abdul Baqi and Sy. No. 264/ఇ/6, Admeasuring Ac: 00:06, out of Ac: 01:18 Guntas, Situated at Pedda Ummenthal Village & G.P. Pudur Mandal, Vikarabad Dist from its law full owner and peace full possessor **SYED MUZAMMIL, S/o: SYED MAHMOOD** that the same was acquired by virtue registered Sale Deed D. No. 3906 of 2019, registered at SRO Pargi, from Golla Anjaiah. Anybody have any beneficial or right or interest any manner in above said property or any objection/s for the said sale transaction may contact or send their objection to the undersigned within a period of (7) days from the date of publication of this notice failing which the undersigned shall presume that nobody has objection for the said Sale and the transaction of the sale will be completed by registering the Sale Deed/s.
Sd/- **SYED EHTESHAM**
& Associates, Advocates
# 9-4-77/3/12, 403,404, 4th Floor, Commercial Block, Silver Castle, Yousuf Tekri, Tolichowkhi, Hyderabad-08. **Ph: 9347096241**
Date: 21.09.24